రాగం: పాడి
తాళం:  ఆది

ఘుమ్మనియెడి శృతి గూడగను
కమ్మని నేతులు కాగగ జెలగె

1. నీలవర్ణుడని నీరజాక్షుడని
   బాలుని నతివలు పాడేరో
   పాలు పిదుకుచును బానల కాగుల
   నోలి పెరుగు త్రచ్చుచు జెలరేగె

2. మందరధరుడని మాధవుడని గో
   విందుని బాడేరు పెలదులిదె
   నందవ్రజమునను నలుగడ నావుల
   మందల బేయల మంచిరవముల

3. వేంకటపతియని వేదనిలయుడని
   పంకజనాభుని బాడేరో
   అంకులచేతను నలరురవంబుల
   బింకపుమాటల బృందావనమున